f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

కరీంనగర్
సోమవారం
16-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 257
పేజీలు : 8

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, సోమవారం, తిథి : విదియ తె.12.32 వరకు, నక్షత్రం: స్వాతి, సా:07.35 వరకు, వర్జ్యం: తె.01.24-03.04 వరకు, దుర్ముహూర్తం: మ.02.44-03.30 వరకు, రాహుకాలం: ఉ.07.40-09.07 వరకు




## ఇజ్రాయెల్ నుంచి ఢిల్లీకి నాలుగో ఫ్లైట్

స్వదేశానికి మరో 274 మంది రాక

2



## రౌతెందో.. రత్నమేందో తెల్వొండ్రి

దళితులు నేటికి పేదలేనా సిగ్గుచేటు

**నాడు కటిక చీకట్లు.. నేడు పంటలతో కలకల**

హుస్నాబాద్ గెలుపు బీఆర్ఎస్‌కు నాంది కావాలి

పారిశ్రామిక రంగంలో మనకేవరు పోటీ లేరు

కంటి నిండా నిద్ర, కళ్లాల నిండా వడ్లు

ఒక్క చాన్స్ అంటున్న పార్టీకి పది చాన్స్‌లిచ్చాం

గౌరవెల్లిని పూర్తి చేసే బాధ్యత నాదే

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు

వివరాలు.. 7లో

బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల

# మళ్లీ విజయం మనదే..

## బీఆర్ఎస్ అభ్యర్థులకు బీ-ఫారాలు

పేదలకు 'కేసీఆర్ బీమా'..

ఆసరా పింఛన్లు 5వేలకు పెంపు..

అర్హులైన పేదలతో పాటు అక్రిడేషన్ ఉన్న ప్రతి జర్నలిస్టులకు రూ.400లకే గ్యాస్ సిలిండర్!

ఆరోగ్యశ్రీ గరిష్ఠ పరిమితి రూ.15లక్షలకు పెంపు

దళిత బంధు, రైతు బీమా కొనసాగింపు

ప్రతి పాలసీని యథావిధిగా కొనసాగిస్తాం.. తేల్చిచెప్పిన సీఎం కేసీఆర్

90 శాతం పథకాలు ఎన్నికల ప్రణాళికలో ప్రకటించనవే..

మైనార్టీల బడ్జెట్‌ను పెంచుతాం..

పదేండ్లలో ఒక్క సందర్భంలో కూడా అరాచకాలు లేవు : కేసీఆర్

గిరిజనులను ఏ ప్రభుత్వం పట్టించుకోలేదు..

బీసీ వృత్తులను గౌరవించాం సీఎం కేసీఆర్

51 మంది ఎమ్మెల్యే అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేత

మిగతా వారికి నేడు బీ-ఫారాలు అందిస్తాం

ఒక్కో అభ్యర్థికి రెండు బీ-ఫారాలు అందజేశాం : సీఎం కేసీఆర్

ఒక్కొక్కరికీ రూ.40 లక్షల చెక్కు అందజేత





వివరాలు.. 2లో

బీఆర్ఎస్ పార్టీయే మళ్లీ అధికారంలోకి వస్తుంది.. మూడోసారి అధికారంలోకి వస్తే ప్రస్తుత పథకాలను కొనసాగించడంతో పాటు కొత్త హామీలను ఆరు నెలల్లోనే అమలు చేస్తాం.. అన్ని వర్గాల పరిగణనలోకి తీసుకున్నాం.. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడం.. దాన్ని పేదలకు పంచడమనే విధానంతోనే తొలి నుంచి తమ ప్రభుత్వం వ్యవహరిస్తోంది.. గతంలో అనేక కార్యక్రమాలు చేప్టటాం.. ఈసారి కూడా అలాగే చేస్తాం.. గత ఎన్నికల ప్రణాళికలో చెప్పని అంశాలను సైతం అమలు చేసిన ఘనత మదే...

\- సీఎం కేసీఆర్



## మన టెక్నాలజీని అమెరికా అడిగింది

కలలు కనడం అత్యంత శక్తివంతమైన సాధనం

అంతరిక్ష సాంకేతికతలో భారత్‌ను మరింత శక్తిమంతం చేసే దిశగా.. రాకెట్లు, ఉపగ్రహాల తయారీకి ముందుకు రావాల్సిందిగా ప్రజలను ఆహ్వానిస్తున్నాం

ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

2

## ఢిల్లీలో మరోసారి భూప్రకంపనలు..

2

భయంతో జనం పరుగులు!

## నితీష్ కుమార్ దేశానికి రెండో గాంధీ

పట్నాలో వెలిసిన పోస్టర్లు

2

మహాత్మా గాంధీని కించపరచడం మానుకోవాలని ఆర్జేడీ నేత

**మంచిమాట**

నీ విజయానికి అడ్డుపడేది నీలోని ప్రతికూల ఆలోచనలే కింద పడ్డామని ప్రయత్నం ఆపితే చేసే పనిలో ఎప్పటికీ విజయం సాధించలేవు.

**శుభోదయం**

# కాంగ్రెస్ హామీలను కాపీ కొట్టిన కేసీఆర్



కాంగ్రెస్ ఇచ్చిన డిక్లరేషన్లనే బీఆర్ఎస్ కాపీ కొట్టింది. కాంగ్రెస్ ప్రకటించినవి అసాధ్యమని బీఆర్ఎస్ విమర్శించింది. కాంగ్రెస్ 6 గ్యారంటీలనే ఇప్పుడు కేసీఆర్ మేనిఫెస్టోలో పెట్టారు. ఒకప్పుడు కేసీఆర్ అడుగుల్లో ఇతర పార్టీలు నడుస్తాయని అనేవారు. ఆలోచనలు క్షీణించిన కేసీఆర్ ఇప్పుడు కాంగ్రెస్‌ను అనుసరిస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు సాధ్యమే అని ఇవాళ కేసీఆర్ రాజముద్ర వేశారు. కాంగ్రెస్‌ను విమర్శించే అర్హతను బీఆర్ఎస్ నేతలు కోల్పోయారు. కాంగ్రెస్ చెప్పినవి అసాధ్యమంటూనే కొంచెం పెంచి బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టారు. - రేవంత్‌రెడ్డి

సొంతంగా ఆలోచన చేసే శక్తిని కేసీఆర్ కోల్పోయారు

6 గ్యారంటీలను చూడగానే కేసీఆర్‌కు చలిజ్వరం వచ్చి అజ్ఞాతంలోకి వెళ్లారు

కేసీఆర్ పూర్తిగా ఫాంహౌస్‌లోనే విశ్రాంతి తీసుకోవాలి

115 మంది అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్.. 51 మందికే బీ ఫారాలు ఎందుకు ఇచ్చారు? : రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 15 (మనం న్యూస్):** కాంగ్రెస్ ప్రకటించిన హామీలనే కేసీఆర్ ఒక్కో వెయ్యి పెంచుతూ కాపీ కొట్టారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ సొంతంగా ఆలోచించే శక్తిని కోల్పోయారని ఎద్దేవా చేశారు. ఇతర ఎన్నికల మేనిఫెస్టోను కాపీ కొట్టేందుకే కేసీఆర్ సమయం సరిపోతోందని మండిపడ్డారు. కేసీఆర్ పూర్తిగా ఫాంహౌస్‌లోనే విశ్రాంతి తీసుకోవాలని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను చూడగానే కేసీఆర్‌కు చలిజ్వరం వచ్చి అజ్ఞాతంలోకి వెళ్లారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన హామీలనే కేసీఆర్

..మిగతా 2లో




# గెలుపే లక్ష్యంగా..

తెలంగాణతో పాటు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘఢ్ అభ్యర్థుల జాబితా విడుదల

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా స్పీడ్ పెంచిన కాంగ్రెస్

55 మందితో కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితా విడుదల

కాంగ్రెస్, సీపీఐ పొత్తు.. రెండు సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ రెడీ

07

## 18 నుంచి కాంగ్రెస్ బస్సు యాత్ర..

కొండగట్టు నుంచి ప్రారంభం

ప్రతిరోజు మూడు నుంచి నాలుగు నియోజకవర్గాల్లో కొనసాగేలా కార్యాచరణ



వివరాలు.. 7లో



## మహారాష్ట్రలో ఘోరం..

మినీ బస్సును ఢీకొన్న కంటైనర్

12 మంది మృతి..

23 మందికి గాయాలు

2



# కేసీఆర్‌ను ఓడించడమే నా ధ్యేయం

కేసీఆర్‌ను ఓడించే సత్తా బీజేపీకి మాత్రమే ఉంది..

జన గర్జన సభను విజయవంతం చేయాలి

బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ ఈటెల రాజేందర్

**జమ్మికుంట, అక్టోబర్ 15 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఓడించడమే తన ధ్యేయమని బిజెపి తెలంగాణ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో జరగనున్న 'భారతీయ జనతా పార్టీ జనగర్జనసభ 'ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్న జనగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 30న తెలంగాణ గడ్డమీద జరగనున్న ఎన్నికలకు బిజెపి సంసిద్ధంగా ఉందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని

..మిగతా 2లో

# బీఆర్ఎస్‌కు గుడ్‌బై



బీఆర్ఎస్‌కు రాజీనామా అందుకే.. బాలసాని క్లారిటీ

బీఆర్ఎస్ నేత బాలసాని లక్ష్మీనారాయణ కాంగ్రెస్‌లో చేరిక

వివరాలు.. 2లో

## ప్రజలు రానున్న ఎన్నికల్లో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి

ప్రభుత్వ వైఫల్యాలు, తప్పిదాల, అసమర్థత కారణంగా లక్షలాది మంది నిరుద్యోగ యువత నిరాశ, నిస్పృహల్లో మునిగి పోయారు

7

కేంద్రమంత్రి, బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి



## రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహాసభకు తరలిన డిటిఎఫ్ నాయకులు



శంకరపట్నం, అక్టోబర్ 15, (మనం న్యూస్): డెమోక్రటిక్ టీచర్ ఫెడరేషన్ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు నిర్వహించనున్న విద్యా వైజ్ఞానిక మహాసభలో పాల్గొనేందుకు మండలం నుంచి డిటిఎఫ్ నాయకులు ఆదివారం తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పలకల ఈశ్వర్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు బొప్పరాజు రమేష్, ప్రధాన కార్యదర్శి కనకం వెంకటస్వామి, జిల్లా బాధ్యులు కనకం శ్రీనివాస్, సదానందం, శ్రీనివాస్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కింది స్థాయి కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుంది

- డిసిసి అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



గోదావరిఖని, అక్టోబర్ 15, (మనం న్యూస్): కింది స్థాయి కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని ఆదివారం పెద్దపెల్లి జిల్లా డిసిసి అధ్యక్షులు మక్కాన్ సింగ్‌రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మొదటి దఫా లిస్ట్‌లో తన పేరు ఉండడం చాలా సంతోషంగా ఉందని, గెలిచే వారికే అధిష్ఠానం టికెట్ ఇస్తానని అనడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని మరొకసారి రుజువైందని తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలు మొండిగా ఉండడం వల్లే ఇది సాధ్యం అయిందని తెలిపారు. నాకు సహకరించిన ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, ముఖ్యనేతలు అందరికీ ముఖ్యంగా రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.అంతే కాకుండా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసి రాహుల్ గాంధీ, సోనియా గాంధీకి కానుకగా ఇస్తామని తెలిపారు.

## క్యాన్సర్ పేషెంట్‌కు ఆర్థిక సహాయం




గోదావరిఖని, అక్టోబర్ 15, (మనం న్యూస్): గత కొంత కాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్నా గూడూరు సుశీల అనే మహిళకు సహృదయ ఫౌండేషన్ (యుఎస్ఏ) ఆధ్వర్యంలో 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. గోదావరిఖని చెందిన సీనియర్ ప్రెస్ ఫోటోగ్రాఫర్ గూడూరి శ్యామ్ భార్య సుశీల గత కొంత కాలంగా క్యాన్సర్‌తో బాధపడుతుంది. ఇప్పటికే చాలా డబ్బులు అప్పు చేసి చికిత్స అందించారు. చికిత్సకు, మందులకు డబ్బులు సరిపోక సహాయం కోసం చూస్తున్న విషయం తెలుసుకున్న నీడ స్వచ్చంద సేవా సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ సహృదయ ఫౌండేషన్ యూఎస్ఏ అధ్యక్షులు బిందు తడివాకకి తెలపగా వెంటనే స్పందించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



పెద్దపల్లి, అక్టోబర్ 15, (మనం ప్రతినిధి): డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు తెలంగాణ ప్రింటు మీడియా పెద్దపల్లి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రింటూ మీడియా డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ఆదేశాల మేరకు పెద్దపల్లి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దిడ్డి రాజయ్య ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం యూనియన్ అధ్యక్షులు దిడ్డి రాజయ్య, ఉపాధ్యక్షులు సోమ అంజయ్య, షబ్బీర్ పాషా, ప్రధాన కార్యదర్శి ముస్తఫా, కోశాధికారి మార్క రాజులను ఈసందర్భంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ ఆసరి రమేష్, గౌరవ సలహాదారులు పస్తాం సతీష్, ప్రోగ్రాం ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయి రాకేష్, కార్యవర్గ సభ్యులు బిల్లా రమేష్, రాజమౌళి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు భారీ షాక్

- కాంగ్రెస్‌లోకి పెరుగుతున్న వలసల పర్వం

పెద్దపల్లి, అక్టోబర్ 15, (మనం ప్రతినిధి) : బీఆర్ఎస్‌లో నియంత పాలన, తగిన ప్రాధాన్యత లేకనే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి వలసల పర్వం మొదలవుతున్నాయని, బీఆర్ఎస్ పతనం తప్పదని, పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు అన్నారు. ఆదివారం స్థానిక ఆయన నివాసంలో సుల్తానాబాద్‌కు చెందిన శ్రీగిరి శ్రీనివాస్ (కేడీసీసీ చైర్మన్), పీఏసీఎస్ సింగిల్ విండో డైరెక్టర్లుకూ కట్ల ఓదెలు, మేకల రాజయ్య, బండ గోపాల్ యాదవ్, పోతర్ల కమలమ్మ -రాజయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుమారవేణి లచ్చయ్య యాదవ్, వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే నియంత పోకడలకు, నియంత పాలన, నిలువు దోపిడీలకు ప్రజలు విసిగి పోయారని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఆదర్శణీయం

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి
- అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం



కరీంనగర్, అక్టోబర్ 15, (మనం న్యూస్): సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ఆదర్శనీయమని, వారి సేవలు సమాజాభివృద్ధికి చాలా దోహదపడుతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు, శాతవాహన లయన్స్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ గవర్నర్ హెచ్.రాజిరెడ్డి, అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు, బాధ్యులు డాక్టర్ బి.మధుసూధన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సరస్వతి మాత కు ప్రత్యేక పూజలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ నేడు సమాజంలో జరుగుతున్న పలు పరిణామలు చాలా ప్రభావం చూపుతాయని, వాటికి అనుగుణంగా ఉపాధ్యాయులు సాధన చేయాలని తద్వారా వారు ఉత్తమంగా ఎదగడమే కాకుండా కొత్త విషయాలను తెలపాలని చెప్పారు. నేటి విద్యార్థుల వైఖరి చాలా విభిన్నమైనదని తెలుపుతూ మార్పులను దృష్టిలో పెట్టుకొని కొత్త విషయాలను తెలిపి అగ్రగామిగా ఉండాలని సూచించారు. వ్యవసాయ రంగంలో త్రీవంగా కృషి చేస్తోన్న రైతులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని చెప్పారు. యవ్వన దశ చాలా కీలకంగా మరియు సమస్యాత్మకమైందని, యువత చెడు మార్గాన పడకుండా ఉత్తమంగా ముందుకు పయనించాలని కోరారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల విషయాలను మరింత అవగాహన కల్పించడంతో పాటు సమాజంలో వెలువడుతున్న మార్పులకు అనుగుణంగా వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వనరులను కల్పిస్తున్నారని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు విద్యా రంగంలో సమూల మార్పులు తెస్తోందని, అత్యుత్తమ విద్యనందించడంలో ఉన్నతంగా వ్యవహరిస్తోందనడంలో అతిశయోక్తి లేదని కొనియాడారు. కార్యక్రమ నిర్వహకులు వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు 18 సంవత్సరాల లోపు విద్యను భోధించే సమయాన నిర్ణయాత్మక పాత్రను పోషించడమే కాకుండా వారు విద్యార్థులకు పోటీతత్వాన్ని అలవర్చడంలో ముందుడాలని సూచించారు. యవ్వన దశలో ఉన్న విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని భోధన పద్ధతులను రూపొదించి స్ఫూర్తిదాయకంగా ఉండాలని కోరారు. విద్యారంగంలో వెలువడుతున్న మార్పులకు అనుగుణంగా అనేక విషయాలను విశ్లేషణాత్మకంగా భోధించాలని, దాగివున్న ప్రతిభను వెలికితీసి అత్యుత్తమ ఉండాలని చెప్పారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో వెలువడుతున్న మార్పులకు అనుగునంగా విద్యావిదానాన్ని మార్చాలని, ఉపాధ్యాయులకు శిక్షణ కల్పించి వివిధ దేశాల పట్ల విస్తృత అవగాహన ఏర్పరిచినట్లైతే వారు సమాజ అభివృద్ధిలో పై చేయి సాధించినవారవుతారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్వెస్ట్‌ను దిగ్విజయంగా అమలుపరచడంతో పాటు విద్యార్థులకు విస్తృతంగా అవగాహన పెంపొదిస్తున్నందుకు అల్ఫోర్స్ విద్యసంస్థల అధినేత నరేందర్ రెడ్డికి లయన్స్ క్లబ్ ప్రతినిధులు మెమొంటోను ప్రదానం చేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు శివప్రసాద్, ప్రవీణ్ కుమార్, మహెందర్, సత్యనారాయణ, అరవింద్, ట్రైనర్ రేణుక, రమేశ్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులు, దివ్యాంగులకు ఇంటినుండే ఓటు హక్కు వినియోగించుకోవచ్చు

- జిల్లా ఎన్నికల అధికారి యాష్మిన్ బాషా



జగిత్యాల, అక్టోబర్ 15, (మనం న్యూస్): వయోవృద్ధులు, దివ్యాం గులకు ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకొనేందుకు ఎన్నికల కమిషన్ అనుమతించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి శాసన సభ నియోజకవర్గాలలో 6,87,952 మంది ఓటర్లు కాగా, ఇందులో 12,077 మంది వయోవృద్ధులు, 32,342 మంది దివ్యాంగులున్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఇలాంటి వారికి ఇంటి వద్ద నుండే ఓటు హక్కు కల్పించడానికి అధికార యంత్రాంగం చర్యలు చేపడుతున్న ట్లు వివరించారు. ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునే 80 ఏళ్లకుపైగల వయోవృద్ధులు, 40 శాతం కన్నా మించి ఉన్న దివ్యాంగులు ఓ టరు జాబితాలో ఓటరుగా నమోదైన వారు ఫారం-12 డిలో తమ పూర్తి వివరాలను నమోదు చేసి నవంబర్ 7 వ తేదీలోగా ఆయా బూత్ స్థాయి అధికారులకు అందజేయాల్సి ఉంటుందన్నారు. అలా ముందస్తుగా దరఖాస్తు చేసుకున్న వారికే ఇంటివద్ద నుండి ఓటు హక్కు వినియోగించుకునే వేసులుబాటును ఆయా సంబంధిత రిటర్నింగ్ అధికారులు కల్పిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటానని తెలిపిన వారికి ఫారం-12 డి ఇవ్వరని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగుల సౌకర్యం కోసం ర్యాంపులు, వయోవృద్ధుల కోసం వీల్ చైర్స్, వాకింగ్ స్టిక్స్ లతో పాటు అటెండర్ ను అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఫారం-12 డి ద్వారా ఇంటి వద్ద నుండి ఓటు హక్కు వినియోగించుకునే వారి వద్దకు ముందురోజే పోలింగ్ అధికారులు, వీడియో గ్రాఫర్, పోలీసులతో వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఆయా వారు ఓటు హక్కు వినియోగించు కునేందుకు ఎన్నికల అధికారులు కంపార్టుమెంట్ ను ఏర్పాటు చేస్తారని, సదరు ఓటర్లు రహస్యంగా ఓటు హక్కు వినియోగించుకుని బ్యాలెట్ బాక్స్‌లో వేయాల్సి ఉంటుందని, ఈ ప్రక్రియ అంతా వీడియో కవరేజి చేయడం జరుగుతుందన్నారు. ఒకవేళ మొదటి రోజు ఓటు హక్కు వినియోగించుకోని పక్షంలో మరొక సారి ఓటు వేసుకునేందుకు అవకాశం కల్పిస్తారని, ఇలా రెండు సార్లు మాత్రమే వీలు కల్పించడం జరుగుతుందని వివరించారు. జిల్లాలోని అర్హత గల వయోవృద్ధులు, దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఓ వైపు ఆనందం.. మరో వైపు నైరాశ్యం

- బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు, ఆశావాహుల పరిస్థితి
- ఇంకా లెక్క తేల్చని బిజెపి

మంచిర్యాల, అక్టోబర్ 15, (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ అంతకు ముందే తన పార్టీ అభ్యర్థులను ప్రకటించడం, ఆదివారం తన పార్టీ అభ్యర్థులకు బి-ఫారం లు ఇవ్వడంతో ఎన్నికల చిత్రం ఊపు అందుకుంది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కూడా 5 5 మంది పార్టీ అభ్యర్థులను ప్రకటించడంతో తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ వాతావరణం ఒక్క సారిగా మారిపోయిందని చెప్పవచ్చు. ఇక మిగిలిన భారతీయ జనతాపార్టీ పోటీ తన పార్టీ అభ్యర్థుల లెక్క తేల్చలేదు. అదీకాకుండా కెసిఆర్ ఈ రోజు నుంచే బహిరంగ సభల ద్వారా ఎన్నికల శంఖారావం పూరించడంతో ఇక అన్ని పార్టీలు బరిలోకి బల, బలాలు తేల్చుకోవలసిన సమయం ఆసన్న మైనట్టే . ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పునర్విభజన తర్వాత ఏర్పడిన మంచిర్యాల జిల్లా, నిర్మల్ జిల్లా, ఆదిలాబాద్ జిల్లా, కొమురం బీమ్ జిల్లాల ఒక్కో పార్టీని పరిశీలిద్దాము. మంచిర్యాల జిల్లాలో నాలుగు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇక రాజకీయ పార్టీ పరిస్థితులను పరిశీలిస్తే చెన్నూర్ (ఎస్.సి ) నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యే బాల్క సుమన్ బారస పార్టీ నుంచి పోటీ కన్ ఫాం అయిపోయింది, ఆదివారం నాడు ఈ పార్టీ అభ్యర్థిగా భి-ఫారం కూడా కే.సి.ఆర్ చేతుల మీదుగా తీసుకున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఇక్కడ బరిలోకి దిగడం లేదని తెలుస్తోంది. ఈ సీటును పొత్తులో బాగంగా కమూనిస్ట్ పార్టీకి కేటాయిస్తారని విశ్వసనీయ సమాచారం. ఇది ఎస్.సి.రిజర్వుడు నియోజకవర్గం కావడంతో అదే సామాజిక వర్గానికి చెందిన కమూనిస్ట్ పార్టీ అభ్యర్థిగా రేగుంట చంద్ర శేఖర్ ను బరిలోకి ఆ పార్టీ దించనుంది. రేగుంట చంద్ర శేఖర్ ప్రస్తుతం ఈ జిల్లాలోని నస్పూర్ మున్సిపాలిటీ 19 వ వార్డు కౌన్సిలర్‌గా కొనసాగుతున్నారు.అయితే ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే చెన్నూరు సీటును మిత్రపక్షంలో బాగంగా కాంగ్రెస్ పార్టీ తమకు కేటాయిస్తుందని కమ్యూనిస్టులు అస్సలు ఊహించక పోవడం. మరొక ట్విస్ట్ ఏమిటంటే పొత్తు ధర్మంలో భాగంగా కమ్యూనిస్టులకు కంచు కోట గా చెప్పుకునే బెల్లంపల్లి స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ వదులుకుని ఇస్తుందని, తానూ పోటీకి సిద్దమని ఇప్పటికే అక్కడ గ్రౌండ్ వర్క్ ను కౌన్సిలర్ గా ఉన్న రేగుంట చంద్ర శేఖర్ చేసుకుంటూ వెలుతుండటం అని చెప్పాలి. ఇంకా బారాసా నుంచే టికెట్ ఆశించిన ఒక డాక్టర్ తనకు టికెట్ రాకపోవడంతో ఇండిపెండంట్ గా బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. ఇక ఇటీవలే రెండోసారి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు దరఖాస్తు చేసుకోలేదు అయినా కూడా తనకు వస్తుందన్న ధీమాతో ఉన్నారు. కొన్ని చానళ్లలో నల్లాల ఓదెలుకు ఇచ్చినట్లు స్క్రోలింగ్ కూడా వేశారు . అయితే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన లిస్టులో చెన్నూర్ పేరు లేదు .ఇంకా ఆశావాహులైన దరఖాస్తు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం భాస్కర్, సోతుకు సుదర్శన్, నూకల రమేష్‌లు కూడా ఉన్నారు. వీరందరూ కూడా ఈ రోజు ప్రకటించిన 55 స్థానాల్లో చెన్నూర్ కూడా లేక పోవడం, ప్రసార మాధ్యమాల్లో ఈ సీటును పొత్తులో బాగంగా కమ్యూనిస్ట్‌లకు ఇస్తున్నట్లు రావడంతో భగ్గు మంటున్నారు. మరి పొత్తు పొడిచి కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన అభ్యర్థి అయితే బారాసా అభ్యర్థి బాల్క సుమన్‌ను డీ అంటే డీ అని అంటాడా లేదా అనేది చెన్నూర్ నియోజవర్గం ఓటర్ల చేతుల్లో ఉన్నది మరి. ఇక మంచిర్యాల నియోజ వర్గంను పరిశీలిస్తే ఇప్పటికే ప్రస్తుత ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావునే బారాసా నేత ప్రకటించారు. అసమ్మతి రాగం వినిపిస్తున్న ఇక్కడి మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవిందరెడ్డితో ఇటీవల జిల్లా పార్టీ అధ్యక్షడు బాల్క సుమన్ మంచిర్యాలలో ఆయన ఇంట్లో వీరివురి మధ్య సయోధ్య కుద్రిర్చారు. అంతా సవ్యంగా ఉందని అనుకున్నా ప్రగతి భవన్ నుంచి అరవిందరెడ్డి కి పిలుపు రావడంతో ఆదివారం నాడు వెళ్లి కే.సి.ఆర్ మరియు కే.టి.ఆర్.లను కలసి తనక్ అవకాశం ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. లేకుంటే తానూ ఇండిపెండంట్‌గా అయిన పోటీకి సై అన్నట్లు సమాచారం. ఒక అసమ్మతి నేత అరవిందరెడ్డి ఇలా ఉండటం ,మరో అసమ్మతినేత నస్పూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్ కూడా తనకు బి.సి.ల్ కోటా లో టికెట్ ఆశించినా రాక పోవడంతో బి.ఎస్.పి .నుంచి పోట్టీకి సిద్దం అయ్యారు. వీరిద్దరిపై పార్టీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు మరి. ఇక మంచిర్యాల నియోజకవర్గ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీ. స్ట్రాటజీ కమిటీ చైర్మన్ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును కాంగ్రెస్ పార్టీ నుంచి కన్ఫాం గా అభ్యర్థి బరిలోకి దించింది. ఈ విషయం అందరు అనుకున్నదే అయిన బీసీ నాయకుడు, సీనియర్ కాంగ్రెస్ లీడర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగల దయానంద్, బిసి నేత దుర్గం చిన్నయ్య డాక్టర్ నీల కంటేస్వర్ రావు, ఓ.సి నేత ప్రతాప్ టికెట్‌ను ఆశించారు. ఇక బెల్లంపల్లి (ఎస్.సి) నియోజవర్గం పరంగా ప్రస్తుత ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బారాసా బరిలో ఉండగా, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి, మాజీ చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ కాంగ్రెస్ పార్టీ ఆదివారం నాడు ప్రకటించించింది. బెల్లంపల్లి(ఎస్.సి) నియోజకవర్గంలో మాజీ మంత్రి గడ్డం వినోద్ టికెట్‌పై ఎప్పటి నుంచో ఆశిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి వీర విధేయులు మాజీ కేంద్ర మంత్రి అయిన, స్వర్గీయ కాకా అని పిలుచుకునే గడ్డం వెంకటస్వామి కుమారుడు ఈయన. 2018 ఎన్నికల్లో బెల్లంపల్లి నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇయ్యకపోడంతో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలు అయ్యారు. ఈసారి ఎలాగైనా గెలవాలన్న కసితో ఉన్నారు, తన మాతృ పార్టీ కాంగ్రెస్ నుంచే పోటీ చెయ్యాలన్న కల సాకారం అయింది. గడ్డం వినోద్ కాంగ్రెస్ పార్టీ నుంచి 2004లో చెన్నూర్ ఎం.ఎల్.ఏ.గా గెలిచిన తర్వాత, మంత్రిగా కూడా కాంగ్రెస్ పార్టీ అవకాశాలు ఇచ్చింది. తిరిగి 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేసినా గడ్డం వినోద్ తెరాస అభ్యర్థి నల్లాల ఓదెలు చేతిలో ఓడిపోయారు. అప్పుడున్న ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షతో ఓటర్లు తెరాస వైపు నిలబడ్డారు. ఇక చెన్నూర్‌ను వదలి బెల్లంపల్లి వైపు మొగ్గు చూపడం మొదలు పెట్టారు. ఆయన చారిటబుల్ ట్రస్ట్ నుంచి బెల్లంపల్లి ప్రాంతంలో నిధులను కుమ్మరించారు, అయినా 2018 ఎన్నికల్లో గెలుపు త్రుటిలో తప్పి పోవడం తో డీలా పడకుండా తనవంతు ప్రయత్నాలను అప్పటి నుంచి చేసుకుంటూ వస్తున్నారు. ఇక్కడ ఒక తప్పిన ప్రమాదం ఏమిటంటే ఇక్కడ బొగ్గగనుల ప్రాంతం కావడం, కమ్యూనిస్టలకు కూడా అడ్డ కావడం, ఒకవేళ కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టలతో పొత్తులో ఈ అసెంబ్లీ సీట్ ను కమ్యూనిస్ట్ దక్కించుకుంటే మాత్రం గడ్డం వినోద్ ఆశలు గల్లంతు అయ్యేవి. మరోసారి ఇంకో పార్టీని వెతుక్కోవలసి వచ్చేది. ఇక మిగిలిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను గమనిస్తే బారాసా పార్టీ నుంచి సిర్పూర్ కాగజ్ నగర్‌లో కోనేరు కోనప్ప, ఆదిలాబాద్ నుంచి జోగురామన్న, నిర్మల్ నుంచి ఏ. ఇంద్రకరణ్ రెడ్డిలు పోటీ చేస్తుండగా ఒక్క నిర్మల్‌లో మాత్రమె కాంగ్రెస్ పార్టీ తన అబ్యర్థిగా కుచాడి శ్రీహరి రావును బరిలోకి దింపింది.ఇంకా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇక మిగిలిన ఆసిఫాబాద్ (ఎస్.టి)లో కోవా లక్ష్మి, ఖానాపూర్ (ఎస్.టి)లో భుక్య జాన్సన్ నాయక్‌లు బారాసా నుంచి పోటీలో ఉండగా ఇక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ పోటీ చేసేవారిని ప్రకటించ లేదు. ఇక బోథ్ (ఎస్.టి), ఖానాపూర్(ఎస్.టి), ముదోల్‌ల పరిస్థితి కూడాఅలాగే ఉన్నది.

## తెలంగాణ రాష్ట్రాన్నిచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించండి

- సీనియర్ కాంగ్రెస్ నాయకులు సదయ్య



హుజురాబాద్ టౌన్, అక్టోబర్ 15, (మనం న్యూస్): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ప్రజల కలను సాకారం చేసిన కాంగ్రెస్ పార్టీని ఆదరించి రానున్న అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జూపాక గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి సదయ్య అన్నారు. హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రకటించిన ఆరు పథకాలకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనంతరం కాంగ్రెస్ పార్టీ పక్కాగా అమలు చేస్తుందన్నారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భాసబోయిన రాజయ్య, చేపూరి ఐలయ్య, ఎంజాల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితా విడుదల

- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎనిమిది స్థానాల ప్రకటన





కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 15, (మనం న్యూస్): రాబోయే శాస నసభ ఎన్నికల బరిలో నిలిపే అభ్యర్థుల తొలి జాబితాను తెలంగాణ ప్రదే శ్ కాంగ్రెస్ కమిటీ ఆదివారం విడుదల చేసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని పదమూడు స్థానాలకు గాను మొదటి విడతగా ఎనిమిది స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించింది. కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన తొలి జాబి తాలోని ఎనిమిది మందిలో కొత్త ముఖాలేవి లేవు. ఉమ్మడి జిల్లాలోని కరీంనగర్, హుజురాబాద్, చొప్పదండి, కోరుట్ల, హుస్నాబాద్ నియోజకవ ర్గాలు మినహా జగిత్యాల, రామగుండం, పెద్దపల్లి, సిరిసిల్ల, వేములవాడ, ధర్మపురి, మంథని, మాన కొం డూరు నియోజక వర్గాల బరిలో నిలిచే అభ్యర్థులను ప్రకటించింది.




**ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొదటి విడతలో ప్రకటించిన కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా**

| | |
|---|---|
| జగిత్యాల | తాటిపర్తి జీవన్ రెడ్డి |
| మంథని | దుద్దిళ్ల శ్రీధర్‌బాబు |
| పెద్దపల్లి | చింతకుంట విజయరమణారావు |
| రామగుండం | ఠాకూర్ మక్కాన్‌సింగ్ |
| సిరిసిల్ల | కెకె.మహేందర్ రెడ్డి |
| వేములవాడ | ఆది శ్రీనివాస్ |
| ధర్మపురి | అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ |
| మానకొండూర్ | కవ్వంపల్లి సత్యనారాయణ |





## ఖనిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు



గోదావరిఖని, అక్టోబర్ 15, (మనం న్యూస్): రామగుండం నియోజ కవర్గ అభ్యర్థిగా మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌కు కాంగ్రెస్ పార్టీ టికెట్ కే టాయించడం పట్ల ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నాయకు లు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రామగుండంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని, ప్రతీ పేద కుటుంబానికి న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ 6గ్యారెం టీ పథకాలు. మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, గృహల క్ష్మి, యువ వికాసం, రైతు భరోసాలతో పాటు వరంగల్ రైతు డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్, చేవెళ్ల ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌లను తెలియజేయాలని కోరారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే గడిచిన తొమ్మిదేండ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా అవినీతిమయ పాలన కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని, గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో రామగుండంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్ ఠాకూర్ ని గెలిపించాలని ప్రజలను కోరారు. తిప్పర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నాయ కులు కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవి కుమార్, బొంతల రాజేష్, మహంకాళీ స్వామి, పాతపెల్లి రవికుమార్ యాదవ్, ఎండీ ముస్తఫా, పెదెల్లి తేజస్వీ ప్రకాష్,బొమ్మక రాజేష్, చుక్కల శ్రీనివాస్, దాసరి ఉమా సాం బమూర్తి గట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన దేవి నవరాత్రోత్సవాలు





ఇల్లందకుంట, అక్టోబర్ 15, (మనం న్యూస్): దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని పలు గ్రామాల్లో దుర్గామాతను అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన మండపాలలో ప్రతిష్ఠించారు. గ్రామ పొలిమేరలో నుండి కోలాట బృందాలు నృత్యాలు చేస్తూ అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువచ్చి మండపాల్లో ప్రతిష్ఠించారు. మొదటిరోజు అలంకరణ చేసి వేద మంత్రోత్సవాల మధ్య పూజాది కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని శ్రీ స్వర్ణ కవచాలంకృత దురాదేవి రూపంలో ప్రజలకు దర్శనం గావించారు. మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ రామ్ స్వరన్ రెడ్డి, శ్రీరాములపల్లి గ్రామంలో హనుమాన్ టెంపుల్ చైర్మన్ భోగ జయకుమార్, మల్యాల లో దుర్గామాత కమిటీ, సిరిసేడు గ్రామంలో ఫేమస్ ఫ్రెండ్స్ యూత్ బూజునూరు గ్రామంలో శివరామకృష్ణ భజన మండలి రాచపల్లి గ్రామంలో శ్రీ దుర్గా మాతల ఆధ్వర్యంలో మండపాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్చకులు మాట్లాడుతూ దుర్గామాతను పూజించడం వలన మనసులోని మలినత్వం పోయి ఆరోగ్యవంతమైన శరీరం తయారవుతుందని మేధోఉన్నతి పెరుగుతుందన్నారు. అమ్మవారికి వేసే ధూపం వలన శరీరంలో ఉండే క్రిములు నశిస్తాయని, గ్రామం పాడి పంటలతో సుభిక్షంగాలని విరజిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, దుర్గామాత భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ



రామడుగు, అక్టోబర్ 15, (మనం న్యూస్): తెలంగాణలో బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ అని రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పాఠశాల ఆవరణంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్క ృతి, సంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రతీకని కొనియాడారు. పుష్పాలు బాగా వికసించే కాలంలో జలవనరులు సమృద్ధిగా పొంగి పొర్లే సమయంలో బతుకమ్మ పండుగ వస్తుందన్నారు. భూమి, జలంతో మానవ అనుబంధాన్ని గొప్ప సంబురంగా బతుకమ్మ పండుగ జరుపుకొంటారని వివరించారు. బతుకమ్మ సంబురాల్లో బొడ్డెమ్మను బతుకమ్మతో పాటు తయారు చేసి ఆటపాటల అనంతరం నిమజ్జనం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కోకారాస్పాండెంట్ ఉప్పుల సత్యం, మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్ రావు, సామాజిక కార్యకర్త కల్లెపల్లి పర్శరాం, నాయకులు వీర్ల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మేనిఫెస్టో రైతులకు మేలు చేస్తుంది

- రైతు, ప్రజా సంఘాల జాతీయ నాయకులు పోలాడి రామారావు



కరీంనగర్, అక్టోబర్ 15, (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోతో రైతులకు, పేదలకు ఎంతో మేలు చేకూరనుందని రైతు ప్రజా సంఘాల జాతీయ నాయకుడు పోలాడి రామారావు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం సమాఖ్య కార్యాలయంలో రైతు ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో రైతు బంధు పథకానికి 16వేలకు పెంపు, ఆసరా వికలాంగుల పెన్షన్లు పెంపు, పేద మహిళలకు నెలకు మూడు వేలు గా ఆర్థిక సహాయం చేకూర్చు, గ్యాస్ సిలిండర్ ధరను 400 కే అందించడం , రేషన్ కార్డులు గల పేదలకు సన్న బియ్యం సరఫరా చేయడం , అగ్రవర్ణ పేదలకు నియోజక వర్గానికొక్కటి చొప్పున 119గురుకులాలు ఏర్పాటు, ఆరోగ్య శ్రీ పథకం క్రింద 15లక్షలు పెంపు, పేదలకు 5లక్షల జీవిత భీమా కల్పించడం లాంటి పథకాలు ఆహ్వానించదగ్గవని పేర్కొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



ఇల్లందకుంట, అక్టోబర్ 15, (మనం న్యూస్): అపర భద్రాదిగా పేరుగాంచిన మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కందుల సుధాకర్, ఆలయ అర్చకులు వంశీధరాచార్యులు, శేషాచార్యులు, అర్చక సిబ్బంది, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవళిక ఆత్మహత్య... బీఆర్ఎస్ ప్రభుత్వ హత్యనే

- ప్రజల ఉసురు తగిలి బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనమౌతుంది
- ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కొమ్ము అభిలాష్




పెద్దపల్లి, అక్టోబర్ 15, (మనం ప్రతినిధి): గ్రూప్ 2కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థి ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికి బీఆర్ఎస్ ప్రభుత్వ హత్యేనని, ప్రజల ఊసురు తగిలి ప్రభుత్వం నాశన మవుతుందని ఎన్ఎస్‌యూఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొమ్ము అభిలాష్ మండిపడ్డారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు పెద్దపల్లి ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కొమ్ము అభిలాష్ ఆధ్వర్యంలో గ్రూప్ 2కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థి ప్రవళిక ఆత్మహత్యకు న్యాయం చేయాలని కోరుతూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్బంగా జిల్లా అధ్యక్షులు కొమ్ము అభిలాష్ మాట్లాడుతూ రాష్ట్ర సీఎం కేసీఆర్ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పడి పదేళ్లు గడిచిన ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. నవంబర్, డిసెంబర్‌లో ఎన్నికల కోడ్ ఉంటుందని తెలిసినా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామక పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. పోటీ పరీక్షల వాయిదాకు సీఎం కేసీఆర్ వైఖరే కారణమని పేర్కొన్నారు. పరీక్షలు నిర్వహించకూడదనే దురుద్దేశంతోనే బీఆర్ఎస్ ప్రభుత్వం కోడ్ వస్తుందని తెలిసి గ్రూప్-1 రద్దు, గ్రూప్-2, డీఎస్సీ క్యాలెండర్ విడుదల చేశారని తెలిపారు. కేసీఆర్‌కు నిరుద్యోగులపై చిత్తశుద్ధి ఉంటే ఈఏడాది జనవరిలోనే గ్రూప్-1 రద్దు, గ్రూప్-2, డీఎస్సీలకు నోటిఫికేషన్లు ఇచ్చేవారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మన స్థాపం చెందిన ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమని అన్నారు. నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకోవద్దని, నిరుద్యోగులతో చెలగాట మాడుతున్న బీఆర్ఎస్‌పై తెలంగాణ ఉద్యమ పోరాట స్ఫూర్తితో పోరాడదామని, యువత అధైర్యపడొద్దని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్‌పార్టీ పెద్దపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, 33వ వార్డు కౌన్సిలర్ బూతగడ్డ సంపత్, మండల నాయకులు పోసాని మల్లేశం, ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి భరత్ కుమార్, ఎన్ఎస్‌యూఐ పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షులు కోదాది ప్రశాంత్‌రాజ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు శశి, సాయి, ప్రశాంత్, శశిధర్, మణికంఠ, ఆదర్శ్, అనిల్, అజయ్, కోటి, సాయి కుమార్, రమేష్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది

- ధూళికట్టలో పల్లె పల్లెకు కాంగ్రెస్ ఇంటింటికి విజ్ఞన్న కార్యక్రమం
- టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు



ఎలిగేడు, అక్టోబర్ 15, మనం న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే అభివృద్ధిని మరిచి పనిచేస్తున్నందున రాబోయే ఎన్నికల్లో ఇంటికి పంపాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు అన్నారు. ఆదివారం పల్లె పల్లెకు కాంగ్రెస్ ఇంటింటికి విజ్ఞన్న కార్యక్రమంలో భాగంగా ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో ఇంటింటికి తిరిగి ఆరు గ్యారెంటీ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బలపరచాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని నీళ్లు నిధులు నియామకాలనే నినాదంతో ఏర్పడ్డ తెలంగాణలో నీళ్ల దోపిడీ నిధుల దోపిడీ నియామకాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు. రైతుబంధు పథకము భూస్వాములకు లబ్ధి చెందే అందుకే ప్రభుత్వం అమలు చేస్తుందని దాని ద్వారా బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 400 కు గ్యాస్,విద్యుత్, పెన్షన్లు 4000,సొంతింటి కల నెరవేరేందుకు ఐదు లక్షల నగదు మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం లాంటి పథకాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పడాలతార పరుశరాములుగౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచి భూసారపు పరుశురాములుగౌడ్,సుల్తాన్‌పూర్ సర్పంచి అర్చన వెంకటేశ్వరరావు,ఎలిగేడు ఉపసర్పంచి కె.వెంకటేశ్వరరావు, నాయకులు అజయ్‌గౌడ్,అమ్ముల రమేష్,ఎలిగేడు మాజీ సింగిల్ విండో చైర్మన్ సుధాకర్‌రెడ్డి లతో పాటు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం రాకేల్‌దేవ్‌పల్లి గ్రామానికి చెందిన 20 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ చేరారు. వీరికి చింతకుంట విజయరమణారావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



వీణవంక, అక్టోబర్ 15, (మనం న్యూస్): రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని విక్రయించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ఐకెపి కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలని కిష్టంపేట గ్రామ రైతు తీగల సంపత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలములో సగానికి పైగా వరి కోతలు పూర్తి అయ్యాయని, ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారని, రైతులకు కేంద్రప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2200 లు అమలు కావడంలేదనితెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం వారు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభంపైన జిల్లా అధికారులకు ఉత్తర్వులు జారి చేసి సకాలంలో కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. గతంలో కొందరు మిల్లర్లు తేమ, తాలు పేరుతో ధాన్యానికి ధర తగ్గించి రైతులను దగాచేశారని, ఈ సారి పకడ్బందిగా కొనుగోలు చేసి, మిల్లర్లకు తగిన మార్గదర్శకాలు చేసి రైతులకు సహకరించాలని కోరారు.

## తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీ రామరక్ష

- ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని,అక్టోబర్ 15, (మనం న్యూస్): తెలంగాణకు సిఎం కెసిఆర్ పాలనే శ్రీరామరక్షని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం రాత్రి గోదావరిఖని పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో పాలకుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు 50 మంది పాలకుర్తి సర్పంచ్ దుర్గం జగన్ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే చందర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో, రాష్ట్రంలో బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బిఆర్ఎస్ లో భారీగా చేరుతున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల కొనసాగింపు కోసం కేసీఆర్‌ని హ్యాట్రిక్ సీఎంగా చేయడమే లక్ష్యంగా తమతో కలిసి నడుస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీపై, నాయకత్వంపై నమ్మకాన్ని కోల్పోయిన పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నరని అన్నారు. రామగుండంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖయం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కౌశిక హరి,ఇంజపురి నవీన్,కార్పోరేటర్ దాతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిజెపి జనగర్జన సభను జయప్రదం చేయండి

వీణవంక, అక్టోబర్ 15, (మనం న్యూస్): నేడు జమ్మి కుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానంలో జరుగ బోయే బిజెపి జనగర్జన భారీ బహిరంగ సభ ద్వారా హుజు రాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ ఎన్నికల శంఖారావం పూరించబోతున్నారని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొంగోని సదానందం అన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాధ్‌సింగ్ హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కావున మండలంలోని బిజేపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

## సంక్షేమంలో బిఆర్ఎస్సే నెంబర్‌వన్



సుల్తానాబాద్, అక్టోబర్ 15, మనం న్యూస్: సంక్షేమం అభివృద్ధిలో భారత రాష్ట్ర సమితి నెంబర్ వన్ స్థానంలో ఉందని ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు అన్నారు.ఆదివారం సుల్తానాబాద్ మండలంలోని కొదురుపాక గ్రామపంచాయతీ వాగొడుపల్లిలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి తిరిగి ముఖ్యమంత్రిగా చంద్రశేఖర్ రావులు గెలిపించి అభివృద్ధికి మరింత సాగారం చేసేలా కృషి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాగర్‌రావు, ఉపసర్పంచ్ మహేందర్, గ్రామశాఖ అధ్యక్షులు సురేష్, అశోక్‌రావు, స్వామిల్ రాజయ్య, బాలాజీ, తిరుపతి, సత్య పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎంపీపీ



కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 15, మనం న్యూస్ : ఆదివారంరోజున కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట గ్రామానికి చెందిన పుల్లూరి రాజమ్మ(70) అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసిన మజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య,మాజీ ఎంపీటీసీ పోశాల సదానందంగౌడ్, మాజీ సర్పంచ్ ఎండి కలిమోద్దీన్,మాజీ ఎంపీటీసీ మొగిలి, సదానందం, యూత్ మండల అధ్యక్షుడు శివరామకృష్ణ,సోషల్‌మీడియా మండల ప్రెసిడెంట్ బొడ్డుపెల్లి సాయి కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శంకరపట్నం, అక్టోబర్ 15, (మనం న్యూస్): శంకరపట్నం మండలం కేశవపట్నం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1986-1987 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల సమ్మేళనంను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒక్క చోటకు చేరి ఆనందంగా గడిపారు. ఒకరికొకరు యోగ క్షేమాలు తెలుసుకుంటూ, గత స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా గురువులను సన్మానించి వారి ఆశీర్వాదాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మేనిఫెస్టో పట్ల హర్షం

- ఖనిలో ముస్లీం మహిళల స్వీట్ల పంపిణీ



గోదావరిఖని, అక్టోబర్ 15, (మనం న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదివారం ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రామగుండం కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను ముస్లీం ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మహిళలు స్వీట్లు పంపిణీ చేసారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లెని విధంగా ముస్లింలకు, మహిళ సంక్షేమానికి సిఎం కేసీఆర్ మ్యానిఫెస్టోలో పెద్దపీట వేసారన్నారు. రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఎన్నికల్లో భారి మోజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు. రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే చందర్ సకల వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తారని, ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటువేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నహిమా ఫార్జానా, సల్మా, రేష్మా సానియా, అలియా, తాబుసుం, హేమా, గౌసియా, ఫారిదా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు

- కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 15, (మనం న్యూస్): రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రకటన కూడా విడుదల చేశారు. ఎన్నికలు ముగిసిన తర్వాత తిరిగి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు.

# బాల్క సుమన్ జర్నలిస్టులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

• ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సలాముద్దీన్

మందమర్రి, అక్టోబర్ 15, (మనం న్యూస్): మందమర్రి పట్టణంలో శుక్రవారం రోజున బి.ఆర్.ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ వంకర టింకర వార్తలు రాస్తున్న విలేకరులు వాడు వీడు ఎవడైనా వాళ్ల సంగతి చుసుకొమ్మని అవసరమైతే నయానో భయానో మన దారిలోకి తేసుకరావాలని అవసరమైతే వారిపని పట్టాలని ఈభాద్యతను పట్టణ నాయకులు తీసుకోవాలని అంతా నేను చూసుకుంటానని అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని మందమర్రి ప్రెస్ క్లబ్ మార్కెట్ ప్రెసిడెంట్ సలాముద్దీన్ హెచ్చరించారు. ఆదివారం సుమన్ వ్యాఖ్యలను నిరసిస్తూ మందమర్రి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలిపి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. విలేఖరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ జర్నలిస్టులకు బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరుతూ జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు ఆదేశాల మేరకు మందమర్రి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మందమరి ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సలాముద్దీన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ప్రజలచేత ఎన్నుకోబడి అత్యున్నత ప్రభుత్వ విప్ పదవిలో ఉంటూ పోర్త్ ఎస్టేట్ పిల్లర్ అయినా విలేకరులను జర్నలిస్టులను వాడు వీడు సంభోదిస్తూ భయబ్రాంతులకు గురిచేసే వాక్యాలను వెనక్కి తీసుకోవాలని తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమండ్ చేస్తూ అంబేద్కర్ కు వినతిపత్రం అందజేశారు. అలాగే క్యాతన పల్లిలో నిరసన చేస్తున్న విలేఖరులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గాండ్ల సంజీవ్, ప్రెస్ సభ్యులు కడారి శ్రీధర్, మాదాసు కుమార్, తెల్ల విజయ్, ఉప్పులేటి నరేష్, జాడి ముకుందం, కున్సోత్ సంపత్ నాయక్, ఎం.డి హుస్సేన్, సకినాల శంకర్, కుర్రే శ్రీనివాస్, సురమల్ల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు పానుగంటి పరమాత్ముడు, ఇప్ప వెంకటేష్, తోపాటు అంబేద్కర్ సంఘం పట్టణ కన్వనర్ మొయ్య రాంబాబు, టిడిపి పెద్దపల్లి పార్లమెంటు అధ్యక్షుడు బి. సంజయ్ కుమార్. కాంగ్రెస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ అభ్యర్థి సుదర్శన్. బిజెపి మండల అధ్యక్షుడు. పైడిమల్ల నర్సింగ్. హెచ్ఎంఎస్ నాయకుడు సుదర్శన్. వైయస్సార్సీపి నాయకులు అజముద్దీన్. వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గడ్డం వినోద్‌కు అభ్యర్థిత్వం ఖరారుపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



బెల్లంపల్లి, అక్టోబర్ 15, (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మొదటి విడతలో అభ్యర్థులను ప్రకటించిన జాబితాలో మాజీ మంత్రి గడ్డం వినోద్ పేరు ప్రకటించి బీ ఫామ్ ఇవ్వడం పట్ల స్థానిక నాయకులు కార్యకర్తలు ఆదివారం పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బెల్లంపల్లి నియోజక వర్గంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఐకత్యంతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మత్తమారి సూరిబాబు, ముచ్చర్ల మల్లయ్య, బండి రాము, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేనిఫెస్టో ప్రకటనతో బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



హుజురాబాద్ టౌన్, అక్టోబర్ 15, (మనం న్యూస్): భారత రాష్ట్ర సమితి అధినేత, సిఎం కెసిఆర్ విడుదల చేసిన మెనిఫెస్టో ప్రజా రంజకంగా ఉందని పేర్కొంటూ ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజల ఆకాంక్ష మేరకు మేనిఫెస్టో విడుదల చేశారని మేనిఫెస్టో ప్రజల ఆకాంక్షకు దగ్గరగా ఉందన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసే దిశగా ఆయన ఆలోచించి ఆసరా పింఛన్లను పెంచాలని, రైతుబంధు 16 వేలకు పెంచడం వల్ల రైతులకు మరింత మేలు కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పలువురు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ఆరంభమైన దుర్గా భవానీ నవరాత్రోత్సవాలు

• బ్రాహ్మీ అలంకరణలో హంస వాహనంపై అమ్మవారు



కరీంనగర్, అక్టోబర్ 15, (మనం న్యూస్): కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో దేవీ నవరాత్రోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమైనాయి. తొలిరోజైనా ఆదివారం దుర్గాభవానీ అమ్మవారు బ్రాహ్మీ అలంకరణలో హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు పవనకష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు. కలశస్థాపన, చతుషష్ట్యుపచార పూజ, గోపూజ, చండీహోమం, కన్యాసువాసినీ పూజలు జరిగాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని చీరేసారె పెట్టి ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహన తనిఖీలు



సిర్పూర్‌టి, అక్టోబర్ 15, (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కౌటాల సిఐ సాదిక్ పాషా ఆద్వర్యంలో పోలీసులు ఆదివారం విస్తృతంగ తనిఖీలు నిర్వహించారు. మండలంలోని సిర్పూర్(టీ)- కాగజ్‌నగర్ ప్రధాన రహదారి పెద్దబండ గ్రామం వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు 50వేల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్ళేవారు, ఇతర వస్తువులను తీసుకేళ్ళేవారు తగిన ఆధారాలను చూపాలని పేర్కొన్నారు. లేని పక్షంలో నగదు, ఇతర వస్తువులను సీజ్ చేస్తామని తెలిపారు. ఆదివారం నిర్వహించిన తనిఖీల్లో 2.80 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

## మేనిఫెస్టో ప్రకటనతో బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



జమ్మికుంట, అక్టోబర్ 15, (మనం న్యూస్): బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రకటించిన మెనిఫెస్టో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి తోడ్పడే విధంగా రూపొందించారని హర్షిస్తూ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీ చౌరస్తాలో బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంప త్, మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ నెంబర్ వన్

• సభాపతి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి



బాన్సువాడ, అక్టోబర్ 15, (మనం న్యూస్): విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ లలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని సభాపతి పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు. బాన్సువాడ గ్రామీణ మండలం కొల్లూరు శివారులో రూ. 70 కోట్లతో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తలసరి విద్యుత్ వినియోగంలో కూడా తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ అని, దేశంలో తలసరి విద్యుత్ వినియోగం 1255 యూనిట్లు అయితే తెలంగాణ రాష్ట్రంలో 2140 యూనిట్లు అని అన్నారు. దేశంలో వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత కరంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ, రాష్ట్రంలో అన్ని రంగాలకు 24 గంటలు కరంటు సరఫరా చేస్తున్నాం,ఇతర రాష్ట్రాలలో 6,7 గంటలు కూడా ఇవ్వడం లేదు, పరిశ్రమలకు పవర్ హాలిడే ప్రకటిస్తున్నారని తెలిపారు. తెలంగాణ వస్తే అంధకారం అవుతుందన్న వాళ్ళు అంధకారంలో ఉన్నారని మన రాష్ట్రం విద్యుత్ కాంతులతో వెలుగుతుందని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో ఉన్నప్పుడు కరంటు కోసం నిత్యం మహిళలు బిందెలతో రోడ్లపై ధర్నాలు, రాస్తారోకోలు చేసేవారని. లో వోల్టేజ్ సమస్యతో కరంటు మోటార్లు, ట్రాన్స్ఫార్మర్స్ కాలిపోయేవన్నారు. పొలాలు ఎండిపోయి రైతులు సబ్ స్టేషన్లను ముట్టడించేవారని, 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 7778 మెగావాట్లు ఇప్పుడు 18,567 మెగావాట్లు గత తొమ్మిదిన్నర ఏళ్ళలో విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వ్యవస్థల కోసం తెలంగాణ రాష్ట్రంలో చేసిన ఖర్చు 97,000 కోట్లని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతకు తోడుగా సిబ్బంది కఠోర శ్రమ,అంకితభావం వలన ఈ ఘనత సాదించామన్నారు.జెన్ కో,ట్రాన్స్ కోల సిఎండి ప్రభాకర్ రావు అపార అనుభవం కలిగిన వ్యక్తని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసి విద్యుత్ ఉత్పత్తి,పంపిణీ వ్యవస్థలను సమర్ధవంతంగా అయన నడిపిస్తున్నారని గుర్తు చేశారు.నేను వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు బాన్సువాడ ప్రాంతంలో మెరుగైన విద్యుత్ సరఫరా కోసం 220 ఓిగ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయగా వారం రోజుల లోనే అనుమతులు ఇచ్చి ఇక్కడ ఏర్పాటు చేయించిన ప్రభాకరరావుకు ధన్యవాదాలు తెలిపారు.ఇక్కడ ఏర్పాటు చేసిన 220 కెవి సబ్ స్టేషన్ మొత్తం ఖర్చు 100 కోట్లు అన్నారు. ప్రపంచంలో అతి పెద్దదైన కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి అవసరమైన సబ్ స్టేషన్లను నిర్మించడంలో తెలంగాణ విద్యుత్ సంస్థల కృషి గొప్పదని కొనియాడారు. కరంటు ఆదా చేయాలి, వృధా చేయకూడదు మనకు అవసరమైనంత వరకే వాడుకోవాలి, ఇంట్లో నుండి బయటకు వెళ్ళినప్పుడు ఫ్యాన్లు, లైట్లతో పాటు అన్ని విద్యుత్ వినియోగ వస్తువులను ఆపివేయాలని సూచించారు. ఈసందర్భంగా బతుకమ్మ పండగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచితంగా అందజేస్తున్న చీరలను సభాపతి పోచారం గారు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెన్ కో, ట్రాన్స్ కో సిఎండి ప్రభాకర్ రావు, టిఎస్ఎన్పిడిసిఎల్ సిఎండి గోపాల్ రావు, టిఎస్ఎన్పిడిసిఎల్ డైరెక్టర్ జగతి రెడ్డి, డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి,ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పద్మశాలీలకు సముచిత స్థానం కల్పించాలి

• బిఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంజయ్ కుమార్



కరీంనగర్ కలెక్టరేట్, అక్టోబర్ 15 (మనం న్యూస్): రాష్ట్రంలో 30 లక్షల మందికి పైగా జనాభా కలిగి ఉన్న పద్మశాలీలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని బిఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌భవన్‌లో రాష్ట్ర చేనేత ఐక్య వేదిక కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సంజయ్‌కుమార్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన పద్మశాలీలకు అన్ని రంగాల్లో స్థానం కల్పించాలన్నారు. బిఎస్పీ తరపున రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలీలకు ఎనిమిది నుంచి పది స్థానాల్లో టికెట్టు కేటాయించనున్నట్లు, మిగతా పార్టీలు సైతం పద్మశాలీలకు సముచిత స్థానం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్, కార్యనిర్వహక అధ్యక్షులు కోమిటిపల్లి సదానందం, కోర్ కమిటీ సభ్యులు చింతం సునీత, అలిగేటి శ్రీనివాస్, జడల చిరంజీవి, అనుముల కళావతి, మైసయ్య, గాజుల గంగా మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో 'న్యాయానికి సంకెళ్లు'

కరీంనగర్, అక్టోబర్ 15, (మనం న్యూస్): టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అరెస్టును, ఆయనకు జైల్‌లో ఎదురవుతోన్న పరిస్థితులను వ్యతిరేకిస్తూ టిడిపి పట్టణ అధ్యక్షులు రొడ్డ శ్రీధర్, పార్లమెంట్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి గంగాధర కనకయ్య ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ఆదివారం న్యాయానికి సంకెళ్లు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం చేతులకు తాళ్లతో, నల్ల రిబ్బన్లతో సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి నిరంకుశ పాలనను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సిపి అడ్రస్ గల్లంతు చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కళ్యాణపు ఆగయ్య, మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎడ్ల వెంకటయ్య, పార్లమెంట్ ఉపాధ్యక్షులు సందబోయిన రాజేశం, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తీగుట్ల రమేష్, పార్లమెంట్ అధికార ప్రతినిధి దాసరి రామకృష్ణారెడ్డి, పార్లమెంట్ కార్యదర్శి పెరుమళ్ళ సతీష్ కుమార్, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి సాయిళ్ళ రాజ మల్లయ్య, ఐటీడీపీ కార్యనిర్వాక కార్యదర్శి ఎర్రవెల్లి రవీందర్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎరవెల్లి వినీత్, పార్లమెంట్ వాణిజ్య సెల్ అధ్యక్షులు ఎలిమిళ్ళ కిషన్, పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు బసాలత్ ఖాన్, మహమూద్, మహిళ ప్రధాన కార్యదర్శి రజిత,కార్యదర్శి ఇట్టే మల్లేశం, పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు తాటికొండ శేఖర్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు రొడ్డ శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు సాధవేని ప్రభాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి హయగ్రీవా చారి, పట్టణ కార్యదర్శి మేకల రాజమల్లు, ఎస్కె హైమద్, తుంగ బాబు, సాన మునిరాజ్, నరేంద్ర దత్తు, సాన రామేశ్వర్ రెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు.

## పద్మశాలి సభ్యులతో ఎమ్మెల్యే బిగాల ఆత్మీయ సమ్మేళనం

నిజామాబాద్, అక్టోబర్ 15, (మనం న్యూస్): ఆర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గాయత్రీ నగర్ లోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం లో నిజా మాబాద్ నగరంలోని 15 పద్మశాలి సంఘాల సభ్యులతో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిగాల మాట్లాడు తూ ఐకమత్యానికి నిదర్శనం పద్మశాలి సోదరులని, పద్మశాలిల ప్రధాన వృత్తి వస్త్రాలు తయారి,బతుకమ్మ చీరల తయారీ తో చేనేత కార్మికులకు చేతి నిండా పని కల్పించామన్నారు. నాడు నేతన్న ఆత్మ హత్యలతో ఆగిన మగ్గాలు, నేడు కేసీఆర్ భరోసా తో పరుగులు పెడుతున్నాయన్నారు. నిజామాబాద్ నగరంలో నేతన్నలకు ఆసరా పింఛన్లు ఇస్తున్నామని, పద్మశాలిల అభివృద్ధి పనుల కొరకు 8 కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. రాజకీయాల్లో వి విధ కమిటీలలో పద్మశాలిలకు చోటు కల్పించామని, అభివృద్ధిలో నిజామాబాద్ నగరం ముందంజలో ఉందన్నారు.

శాంతి స్థాపన తోనే అభివృద్ధి సాధ్యమని నిజామాబాద్ నగరంలో రౌడీయిజానికి తావు లేదన్నారు. మరోసారి తనకు అవకాశమిస్తే ఆధునిక సదుపాయలతో పద్మశాలి వైకుంఠధామం నిర్మిస్తామని, పద్మ శాలి మహిళ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని నగర ప్రజలకు 24 గంటలు మంచి నీరు అందిస్తామని గణేష్ హా మీనిచ్చారు. ఈ కార్యక్రమంలో గుజ్జెటి వెంకట నర్సయ్య, ఏనుగందుల మురళి, సిరిగాదా ధర్మపురి, సత్య పాల్, పుల్గం హనుమండ్లు, దికొండ యాద గిరి, బిళ్ళ మహేష్, చింత మహేష్, రాపెల్లి గురుచరణం, కస్తూరి గంగ రాజు, శివ లింగం, బింగి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో సంబరాలు



నిజామాబాద్ అక్టోబర్15(మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోని విడుదల చేసిన నేపథ్యంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆదివారం బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా టపకాయలు కాలుస్తూ, నాయకులు ఒకరికొకరు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు, నాయకులు సూదం రవి చందర్, బిఆర్ఎస్ కార్పొరేటర్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పొద్దుటూరి వినయ్ రెడ్డి



ఆర్మూర్, అక్టోబర్ 15 (మనం న్యూస్): ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రొద్దుటూరి వినయ్ రెడ్డిని ఆ పార్టీ అధిష్టానం ఆదివారం ప్రకటించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో మిఠాయిలు పంచుకొని, పటాకులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యుడు కోల వెంకటేష్, ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, నాయకులు జిమ్మి రవి, కొంత మురళి, మాజిత్, ఫయీమ్, భూపేందర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాల్లో వసతులపై ప్రత్యేక దృష్టి



లక్షెట్టిపేట్, అక్టోబర్ 15 (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో లక్షెట్టిపేట్ సర్కిల్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో వసతులు, శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు సిఐ ఆర్.కృష్ణ తెలిపారు. ఆదివారం మండలంలోని ఇటిక్యాల, తిమ్మాపూర్, జెండా వెంకటాపూర్, బలరావు పేట్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, ఓటింగ్ కోసం వచ్చే వృద్ధులకు ర్యాంపు సౌకర్యాలు, ఇతర ఏర్పాట్ల గురించి ఎస్సై లక్ష్మణ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం గ్రామానికి ఎంత దూరంలో ఉంది, ఏమైనా సమస్యలు ఉంటాయా? అనే కోణంలో పరిశీలించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఏమైనా శాంతి భద్రతల సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని ప్రజలను కోరారు. ప్రతి రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిబంధనల మేరకు ప్రచారాలు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా ఇటిక్యాల స్టేజి, అంకతిపల్లి జాతీయ రహదారిపై పలు వాహనాల తనిఖీ చేపట్టారు.

## ఘనంగా చెస్ పోటీలు



మంచిర్యాల, అక్టోబర్ 15 (మనం న్యూస్): అర్జున్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓపెన్ టూ చెస్ టోర్నమెంట్ ఆదివారం ఆసిఫాబాద్ పట్టణంలోని సెంట్ హై స్కూల్‌లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యాయవాది రాజా రెడ్డి చెస్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్రీడ కూడా ఒక గొప్ప విజయానికి నాంది పలుకుతుందని, అందుకే చెస్‌లో కూడా ప్రావీణ్యం సంపాదించి పేరు తెచ్చు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్జున్ చెస్ అకాడమీ ఫౌండర్ కోట సుధాకర్, రామయ్య, రాజేంద్రప్రసాద్, స్వరూపలు న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి బూడిది గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు హిమబిందు, సుజాత, బొమ్మ కంటి కిరణ్, శ్రీమతి వరలక్ష్మి, పి కిరణ్‌లు పాల్గొన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క చెస్ క్రీడాకారునికి రాబోయే రోజులలో జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి పోటీలు కూడా నిర్వహి స్తామని, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసినందుకు అర్జున్ చెస్ అకాడమీ ఫౌండర్ కోట సుధాకర్ ధన్యవాదాలు తెలిపారు.

